# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 119 క్రిష్ణా, శనివారం 24 - 01 - 2026 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## గోదావరి పుష్కరాలు 2027: ఏపీ సర్కార్ భారీ కసరత్తు.

**జనవరి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** 2027 జూన్ 26 నుంచి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాల నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటి నుంచే సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ మెగా ఈవెంట్‌ను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ముఖ్యమంత్రి హోదాలో వరుసగా మూడోసారి గోదావరి పుష్కరాలను నిర్వహించే అవకాశం రావడం తన అదృష్టమని ఆయన ఈ సందర్భంగా భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

పుష్కరాల నాటికి ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టు పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలని సీఎం అధికారులను ఆదేశించడం ఇక్కడ గమనార్హం. పోలవరం జలాశయం నిండిన తర్వాత గోదావరి పరవళ్లను చూస్తూ భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేలా పనులు వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ భారీ ఉత్సవం కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమంగానే కాకుండా, రాష్ట్ర పర్యాటక రంగానికి మరియు అభివృద్ధికి ఒక మైలురాయిగా నిలవాలని ప్రభుత్వం భావిస్తోంది. నీటి లభ్యతను పర్యవేక్షిస్తూనే, ఘాట్ల వద్ద భద్రతకు పెద్దపీట వేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఈ వేడుకల కోసం ప్రధానంగా ఆరు జిల్లాల్లో యుద్ధ ప్రాతిపదికన మౌలిక సదుపాయాల కల్పన జరగనుంది. పోలవరం, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లో ఘాట్ల నిర్మాణం, రోడ్ల మరమ్మతులు, తాగునీరు మరియు పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని




అన్ని పుణ్యక్షేత్రాలను సుందరీకరించాలని, భక్తుల రద్దీని తట్టుకునేలా రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. జిల్లాల వారీగా ప్రత్యేక కమిటీలను వేసి పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించనున్నారు. రాబోయే 2027 పుష్కరాలకు సుమారు 10 కోట్ల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం ప్రాథమిక అంచనా వేస్తోంది. గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, జనసమూహ నియంత్రణ విషయంలో అత్యాధునిక సాంకేతికతను వినియోగించాలని సీఎం సూచించారు. దేశ విదేశాల నుంచి వచ్చే యాత్రికులకు ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యం మరచిపోలేని రీతిలో ఉండాలని, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా విద్యుత్ దీప అలంకరణలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

## థాంక్యూ పవన్ అన్న అంటూ ఆప్యాయంగా కృతజ్ఞతలు తెలియజేసిన లోకేశ్



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 23,** రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.లోకేశ్ అందిస్తున్న సేవలను కొనియాడుతూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టగా, అందుకు లోకేశ్ వినమ్రంగా స్పందించి ధన్యవాదాలు తెలియజేశారు.ఇవాళ మంత్రి లోకేశ్ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ పవన్ కల్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్ర విద్యా వ్యవస్థలో భావి తరాల ప్రయోజనాలకు అనుగుణంగా మార్పులు తీసుకురావడంలో లోకేశ్ గారు ముందున్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సుహృద్భావ వాతావరణం కల్పిస్తూ, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రంలో ఐటీ సంస్థల స్థాపనకు కృషి చేస్తూ, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రజలకు సేవ చేస్తూ రా(ష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు ఆయనకు భగవంతుడు మరింత శక్తిని, సుఖసంతోషాలను అందించాలని ప్రార్థిస్తున్నాను అని పవన్ పేర్కొన్నారు.పవన్ కల్యాణ్ శుభాకాంక్షలపై నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు.మీ ఆత్మీయ శుభాకాంక్షలకు, ప్రోత్సాహానికి చాలా ధన్యవాదాలు పవన్ అన్న. మీ ప్రోత్సాహకర మాటలు నా సంకల్పానికి మరింత బలాన్నిచ్చాయి. అర్థవంతమైన విద్యా సంస్కరణలు, బలమైన పారిశ్రామిక వాతావరణం, మన యువతకు మెరుగైన అవకాశాల కోసం నా కృషిని కొనసాగిస్తాను. మీ ఆశీస్సులు, మార్గనిర్దేశానికి నా కృతజ్ఞతలు అని తన పోస్టులో పేర్కొన్నారు

## రాయలసీమకు జలకళ: హంద్రీనీవా ప్రాజెక్టులో సరికొత్త రికార్డు..



**జనవరి 23 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ముప్పై ఏళ్ల రాయలసీమ కలలను సాకారం చేస్తూ హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా రికార్డు స్థాయిలో నీటిని విడుదల చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గత 190 రోజుల్లోనే ఏకంగా 40 టీఎంసీల నీటిని సీమ గడ్డకు చేర్చి కూటమి ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ అద్భుతమైన మైలురాయిని చేరుకోవడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చూపిన చొరవ, పట్టుదల మరువలేనివని మంత్రులు పయ్యావుల కేశవ్, సవిత, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కొనియాడారు. నీటి విడుదలలో గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత వేగంగా పనులు పూర్తి చేయడంపై వారు సీఎంకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ భారీ విజయం వెనుక ఇంజనీరింగ్ అద్భుతం దాగి ఉందని మంత్రులు వివరించారు. 2014-19 మధ్య కాలంలో కేవలం 6 పంపులు మాత్రమే అందుబాటులో ఉండగా, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 100 రోజుల్లోనే ఆ సంఖ్యను 12 పంపుల గరిష్ట సామర్థ్యానికి పెంచడం విశేషం. పంపుల సామర్థ్యం రెట్టింపు కావడంతో నీటి ప్రవాహం గణనీయంగా పెరిగిందని, దీనివల్ల కరువు పీడిత ప్రాంతాలకు సకాలంలో సాగునీరు, తాగునీరు అందుతోందని వారు స్పష్టం చేశారు. ప్రణాళికాబద్ధంగా పనిచేస్తే అసాధ్యం అనుకున్న పనులను కూడా సుసాధ్యం చేయవచ్చని ఈ ప్రాజెక్టు నిరూపించిందని వారు పేర్కొన్నారు.

సీమ రైతాంగ ప్రయోజనాలే పరమావధిగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇప్పటివరకు సాధించిన ఫలితాలతో సంతృప్తి పడకుండా, లక్ష్యాన్ని మరింత పెంచాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రానున్న మార్చి నెల నాటికి హంద్రీనీవా ద్వారా మొత్తం 50 టీఎంసీల నీటిని విడుదల చేయాలనే బృహత్తర లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ మేరకు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తక్షణమే చర్యలు చేపట్టాలని, పనుల్లో ఎక్కడా జాప్యం జరగకుండా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. దీనివల్ల వేసవి కాలంలో కూడా రాయలసీమలో నీటి ఎద్దడి లేకుండా చూడవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.

హంద్రీనీవా విస్తరణ పనుల పట్ల ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ సీమ ప్రజల్లో కొత్త ఆశలను చిగురింపజేస్తోంది. గతంలో పెండింగ్?లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడమే కాకుండా, ప్రాజెక్టు పూర్తి సామర్థ్యాన్ని వినియోగంలోకి తేవడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. 40 టీఎంసీల నీటి విడుదల అనేది కేవలం ఆరంభం మాత్రమేనని, సీమను సస్యశ్యామలం చేసే వరకు విశ్రమించేది లేదని మంత్రులు ధీమా వ్యక్తం చేశారు. ఆధునిక సాంకేతికతను జోడించి ప్రాజెక్టు నిర్వహణను మరింత మెరుగుపరుస్తామని, తద్వారా రాయలసీమ దశ దిశ మారుతుందని వారు ఆకాంక్షించారు.

## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ముగిసిన ఎంపీ మిథున్ రెడ్డి విచారణ



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 23,** ఏపీ మద్యం కుంభకోణం కేసులో దర్యాప్తు మరింత వేగవంతమైంది. ఈ కేసులో భాగంగా వైసీపీ రాజంపేట ఎంపీ పి.వి. మిథున్ రెడ్డి శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని ఈడీ జోనల్ కార్యాలయంలో ఆయనను అధికారులు సుమారు ఏడు గంటల పాటు సుదీర్ఘంగా ప్రశ్నించి, కీలక వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 2019-2024 మద్యం విధానంలో చోటుచేసుకున్న అక్రమాలు, నిధుల మళ్లింపు ఆరోపణలపై ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గతంలోనే మిథున్ రెడ్డికి సమన్లు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఆయన ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. మద్యం విధాన రూపకల్పన, డిస్టిలరీలతో సంబంధాలు, నిధుల లావాదేవీల వంటి పలు కీలక అంశాలపై అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది.విచారణ ముగిసిన అనంతరం బయటకు వచ్చిన మిథున్ రెడ్డి మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. ఈ కేసుకు సంబంధించి కోర్టు ఆదేశాలు ఉన్నందున తాను ఎలాంటి వివరాలు వెల్లడించలేనని స్పష్టం చేసి, అక్కడి నుంచి నేరుగా తన నివాసానికి వెళ్లిపోయారు. గతంలో ఏపీ పోలీస్ సిట్ ఇదే కేసులో మిథున్ రెడ్డిని ఏ5 నిందితుడిగా చేర్చి అరెస్టు చేసింది. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై ఉన్నారు.సఈ కేసులో రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డిని గురువారం దాదాపు ఏడు గంటల పాటు విచారించిన మరుసటి రోజే మిథున్ రెడ్డిని విచారించడం ప్రాధాన్యత సంతరించుకుంది. విజయసాయి రెడ్డి వాంగ్మూలం ఆధారంగా లభించిన సమాచారంతోనే ఈడీ దర్యాప్తును ముందుకు తీసుకెళుతున్నట్లు తెలుస్తోంది. ఈ వరుస విచారణలతో కేసులో మరిన్ని కీలక వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, మరికొందరు ప్రముఖులకు కూడా సమన్లు జారీ చేసే అవకాశం ఉందని దర్యాప్తు వర్గాలు భావిస్తున్నాయి.

## అనితమ్మా.. అవమానిస్తున్నావ్.. హో ం మంత్రిపై జేసీ ప్రభాకర్ రెడ్డి అసహనం

**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 23,** టీడీపీ ఫైర్ బ్రాండ్ లీడర్, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మరోసారి వార్తల్లోకి ఎక్కారు. తన వ్యాఖ్యలు, చేష్టలతో వార్తలతో నిలిచే జేసీ ప్రభాకర్ రెడ్డి .. ఈ సారి సొంత పార్టీ నేతపైనే అసహనం వ్యక్తం చేశారు. ఏపీ హోం మంత్రి వంగలపూడి అనితపై జేసీ ప్రభాకర్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. నేరుగా హోం మంత్రి అనిత టార్గెట్‌గా ప్రశ్నలు సంధించారు జేసీ. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టపడ్డామన్న జేసీ ప్రభాకర్ రెడ్డి.. ఇప్పుడు తమ గన్ లైసెన్సులను కూడా రెన్యువల్ చేయించుకోలేని పరిస్థితి అంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. తాను, తన కొడుకు గన్ లైసెన్స్ రెన్యువల్ కోసం హోం మంత్రి అనితకు ఎన్నో లేఖకు రాశామని.. కానీ పట్టించుకోవడం లేదన్నారు. హోం మంత్రి అనిత తనను, ఎమ్మెల్యేను అవమానిస్తుర్నని అన్నారు. తమ పరిస్థితే ఇలా ఉంటే కార్యకర్తల పరిస్థితి ఏమిటని జేసీ ప్రశ్నించారు.

నేనే ఉదాహరణ. నాకు ఈ రోజు గన్‌మెన్లు లేరు. నేను హోం మంత్రికి చెప్తున్నా. మీకు ఎన్నిసార్లు లెటర్లు రాసినా పట్టించుకోలేదు. మీరు నన్ను అవమానిస్తుర్ను. ఎమ్మెల్యేను అవమానిస్తున్నారు. నా మాటలతో ఎవరైనా బాధపడొచ్చు. మాకు కూడా బాధలు ఉంటాయి. అనితమ్మా.. మరి నాది తప్పో, నీది తప్పో పోలీసుల తప్పో తెలీదు.. కానీ ఇది ఎమ్మెల్యేకు అవమానం. గన్ లైసెన్సులు కూడా రెన్యువల్ చేసుకోలేని పరిస్థితి. నా పరిస్థితే ఇలా ఉంటే కార్యకర్త పరిస్థితి ఏమిటిః అని జేసీ ప్రభాకర్ రెడ్డి అన్నారు.

తాడిపత్రిలో హైటెన్షన్..

మరోవైపు అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, జేసీ ప్రభాకర్ రెడ్డి మధ్య వైరం తారస్థాయికి



చేరింది. ఇద్దరు నేతల సవాళ్లు, ప్రతిసవాళ్లతో తాడిపత్రిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బలగాలను మోహరించారు. భద్రతను కట్టుదిట్టం చేశారు.

మరోవైపు రాయలసీమ ప్రాజెక్టులపై దమ్ముంటే చర్చకు రావాలంటూ జేసీకి, పెద్దారెడ్డి సవాల్ చేసిన సంగతి తెలిసిందే. కర్నూలు కొండారెడ్డి బురుజు, అనంతపురం శ్రీకంఠం సర్కిల్ ఇలా రాయలసీమలో ఎక్కడైనా చర్చకు సిద్ధమంటూ కేతిరెడ్డి పెద్దారెడ్డి ఛాలెంజ్ చేశారు.పెద్దారెడ్డి సవాల్‌ను స్వీకరించిన జేసీ ప్రభాకర్ రెడ్డి.. చర్చకు తానూ సిద్ధమని, పెద్దారెడ్డి ఇంటికే వస్తానంటూ ప్రతి సవాల్ చేశారు. దీంతో పోలీసులు అప్రమత్తమై ఇరువర్గాల మధ్య ఎలాంటి ఘర్షణలు జరగకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు

## 2027 గోదావరి పుష్కరాలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 23, 2027లో జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. దేశ, విదేశాల నుంచి సుమారు 10 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్న నేపథ్యంలో, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు 12 రోజుల పాటు ఈ పుష్కరాలు జరగనున్నాయి. గోదావరి నది ప్రవహించే పోలవరం, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. భక్తుల సౌకర్యార్థం ప్రస్తుతం ఉన్న 234 ఘాట్లతో పాటు కొత్తగా మరో 139 ఘాట్లను నిర్మించాలని నిర్ణయించారు. దీనితో మొత్తం 373 ఘాట్లను నదీ తీరం వెంబడి సుమారు 9918 మీటర్ల పొడవున అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. సమీక్షకు ముందు ముఖ్యమంత్రికి వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. తన హయాంలో మూడోసారి గోదావరి పుష్కరాలు నిర్వహించే అవకాశం రావడం తన అదృష్టమని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ ఉన్నతస్థాయి సమావేశంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనిత, నారాయణ, నిమ్మల రామానాయుడు, వాసంశెట్టి సుభాష్, కందుల దుర్గేష్, బీసీ జనార్ధన్ రెడ్డితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దావోస్ పర్యటన ముగించుకుని నేరుగా ఎస్ఎల్బీసీ సమావేశానికి హాజరైన సీఎం



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 23, టిడ్కో ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల వేలాది మంది లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించి, పేదలకు అండగా నిలిచేందుకు మా ప్రభుత్వం తరఫున శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం. లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసే విషయంలో ఉన్న సాంకేతిక ఇబ్బందులను తొలగించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ క్రమంలో బ్యాంకర్లు కూడా ఉదారంగా వ్యవహరించి మాకు సహకరించాలి అని ముఖ్యమంత్రి చంద్రబాబు బ్యాంకర్లకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే తమ లక్ష్యమని, ఇందుకు బ్యాంకులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని ఆయన ఆకాంక్షించారు. దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని శుక్రవారం రా(ష్టానికి చేరుకున్న ముఖ్యమంత్రి, ఏమాత్రం విశ్రాంతి తీసుకోకుండా నేరుగా సచివాలయంలో జరిగిన 233, 234వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 2025-26 వార్షిక రుణ ప్రణాళిక అమలు, ఎంఎస్ఎంఈలు, వ్యవసాయ రుణాల తీరుతెన్నులపై సుదీర్ఘంగా సమీక్షించారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు బలోపేతం కావడం అత్యంత ఆవశ్యకమని సీఎం స్పష్టం చేశారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేరాలంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు. బలహీన వర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస్ఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి. వీటిని ప్రోత్సహిస్తే ప్రాథమిక రంగంతో పాటు పారిశ్రామిక, సేవా రంగాలు కూడా సమాంతరంగా అభివృద్ధి చెందుతాయి. పేద, ధనికుల మధ్య అంతరాలు తగ్గాలంటే బడుగు వర్గాలకు ఆర్థిక చేయూత అందాలి అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఇప్పటివరకు ఎంఎస్ఎంఈలకు రూ. 95,714 కోట్ల మేర రుణాలు జారీ చేసినట్లు బ్యాంకర్లు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందని, విచ్చలవిడిగా అప్పులు తేవడం వల్ల వడ్డీ భారం పెరిగిందని సీఎం గుర్తు చేశారు. అయితే, ప్రస్తుతం తమ ప్రభుత్వంపై ఉన్న క్రెడిబిలిటీ కారణంగా తక్కువ వడ్డీలకే రుణాలు తెచ్చుకునే వెసులుబాటు కలిగిందన్నారు. క్రెడిబిలిటీ, బ్రాండింగ్‌కు మేం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. రాష్ట్రంలో రూ. 2 లక్షల కోట్ల మేర రుణాలను రీ-షెడ్యూల్ చేసుకునే అవకాశం ఉంది. ఇప్పటి వరకు రూ. 49 వేల కోట్ల రుణాలను రీ-షెడ్యూల్ చేయడం ద్వారా రూ. 1108 కోట్ల మేర ఆదా చేసుకోగలిగాం అని సీఎం వివరించారు. ప్రజలకు భరోసా ఇచ్చేలా పాలన సాగుతోందని, బ్యాంకర్లు కూడా అదే నమ్మకంతో ముందుకెళ్లాలని సూచించారు. వ్యవసాయ రంగానికి సంబంధించి ఇప్పటివరకు రూ. 2.96 లక్షల కోట్ల రుణాలు ఇచ్చినట్లు బ్యాంకర్లు వెల్లడించారు. అయితే, కౌలు రైతులకు, ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం అందించాలని సీఎం కోరారు. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే, ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను తీర్చిదిద్దాలి. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంతో ముందుకెళుతున్నాం. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే పరిస్థితి రాకూడదు అని సీఎం స్పష్టం చేశారు. అలాగే, డ్వాక్రా గ్రూపుల బ్యాంక్ ఖాతాలపై ప్రస్తుతం 15 రకాల ఛార్జీలు వేస్తున్నారని, వీటిని తగ్గించి మహిళలకు ఊరట కల్పించాలని బ్యాంకర్లను ఆదేశించారు. రాష్ట్రంలో స్టార్టప్‌ల ప్రోత్సాహానికి ఏర్పాటు చేస్తున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు బ్యాంకులు పెద్ద ఎత్తున మద్దతు తెలపడంపై సీఎం హర్షం వ్యక్తం చేశారు. అమరావతిలోని ప్రధాన హబ్‌కు యూనియన్ బ్యాంక్, రాజమండ్రికి ఎస్బీఐ, అనంతపురానికి కెనరా బ్యాంక్, విశాఖకు పంజాబ్ నేషనల్ బ్యాంక్, తిరుపతికి ఇండియన్ బ్యాంక్, విజయవాడకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులు సహకారం అందిస్తున్నాయని బ్యాంకర్లు తెలిపారు. లీడ్ బ్యాంకుగా వ్యవహరిస్తున్న యూనియన్ బ్యాంక్, తన సీఎస్సార్ నిధుల నుంచి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూ. 10 కోట్లు విరాళం ప్రకటించింది. అమరావతిని ఫైనాన్స్ హబ్‌గా మార్చేందుకు బ్యాంకులు తమ కార్యాలయాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం కోరారు. భూ రికార్డుల ప్రక్షాళన, క్యూఆర్ కోడ్ ఆధారిత పట్టాదార్ పాస్ పుస్తకాల జారీ ప్రక్రియను వివరించిన సీఎం, బ్యాంకులు కూడా ఖాతాల నిర్వహణలో క్యూఆర్ కోడ్ విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ఇకపై జరిగే ఎస్ఎల్బీసీ సమావేశాలకు జిల్లాల కలెక్టర్లను కూడా ఆహ్వానించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, సీఎస్ విజయానంద్, వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## క్రెడిట్ కార్డు వడ్డీలపై నియంత్రణ ఉంచండి.... నిర్మలమ్మకు ఏపీ ఎంపీ రిక్వెస్ట్



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 23, క్రెడిట్ కార్డు అనేది నిత్యావసరంగా మారిపోయింది. గతంలో తక్కువే కానీ.. ఇప్పుడు చాలా మంది ఉపయోగిస్తున్నారు. క్యాష్ బ్యాక్, రివార్డు పాయింట్లు కారణం ఏదైతేనేం.. క్రెడిట్ కార్డు వాడకమనేది గతంతో పోలిస్తే చాలా పెరిగిపోయింది. అయితే క్రెడిట్ కార్డు వాడేవారిని ఇబ్బందిపెట్టే సమస్య క్రెడిట్ కార్డు వడ్డీ రేటు. ఒక్కో బ్యాంక్ ఒక్కో రకంగా క్రెడిట్ కార్డు వడ్డీ రేట్లను వసూలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే క్రెడిట్ కార్డు వడ్డీ రేట్లపై నియంత్రణ ఉంచాలంటూ రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్?కు దగ్గుబాటి పురందేశ్వరి వినతిపత్రం సమర్పించారు. అమెరికా తరహాలోనే మన దేశంలోనూ క్రెడిట్ కార్డు వడ్డీ రేట్లపై పరిమితి ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మన దేశంలో క్రెడిట్ కార్డ్ వినియోగదారులపై 24 శాతం నుంచి 48 శాతం వరకు వడ్డీ వసూలు చేస్న్?న్నారని.. కొన్ని చోట్ల 55 శాతానికి పైగా వార్షిక వడ్డీ రేట్లు, పెనాల్టీ ఛార్జీలు విధించడం సాధారణ ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతోందని దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. వినియోగదారులను దోపిడీ రుణ విధానాల నుంచి రక్షించడమే లక్ష్యంగా అమెరికాలో, అక్కడి ప్రభుత్వం క్రెడిట్ కార్డ్ వడ్డీ రేట్లను గరిష్ఠంగా 10శాతానికి పరిమితం చేయాలనే ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చిందని పురందేశ్వరి వినతి పత్రంలో పేథ?క్నారు. మన దేశం కూడా అమెరికా తరహాలో క్రెడిట్ కార్డ్ వడ్డీ రేట్లు , పెనాల్టీ ఛార్జీలపై గరిష్ఠ పరిమితి విధించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఆర్బీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా, వినియోగదారుల హితం కోసం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నిర్మలా సీతారామన్?కు వినతి పత్రం సమర్పించారు. ఈ వినతిపత్రంలో దగ్గుబాటి పురందేశ్వరి పలు అంశాలు ప్రస్తావించారు. ఇతర రుణ మార్గాలతో పోలిస్తే క్రెడిట్ కార్డు వడ్డీ రేట్లు ఎక్కువగా ఉన్నాయని పురందేశ్వరి గుర్తు చేశారు. అలాగే చాలా మంది వినియోగదారులకు తమ క్రెడిట్ కార్డుల మీద ఎంత వడ్డీ పడుతోంది, ఎన్ని ఛార్జీలు పడుతున్నాయనే విషయంపై కనీస అవగాహన ఉండటం లేదన్నారు. కొన్ని సంస్థలు వినియోగదారుల నుంచి అధిక వడ్డీ రేట్లు, పెనాల్టీ ఛార్జీలు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో తమ వినతిని పరిగణనలోకి తీసుకుని క్రెడిట్ కార్డు వినియోగదారుల ప్రయోజనాలు కాపాడేలా చర్యలు తీసుకోవాలని దగ్గుబాటి పురందేశ్వరి.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్?ను కోరారు.

## చంద్రబాబు గొంతునే వాడేసి,,,,ఉపాధ్యాయ ఉద్యోగం ఇప్పిస్తామంటూ మహిళను మోసం



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 23, అనకాపల్లి జిల్లా రోలుగుంటలో భారీ మోసం బయటపడింది. ఓ మహిళకు డీఎస్సీ ద్వారా ఎస్జీటీ ఉద్యోగం ఇప్పిస్తామంటూ ఇద్దరు వ్యక్తులు మోసం చేశారు. మహిళ నుంచి విడతలవారీగా రూ. 12.30 లక్షలు వసూలు చేశారు. మహిళలను మోసం చేసే క్రమంలో తమకు సీఎం పేషీ ఉన్నతాధికారులు తెలుసని నమ్మబలికారు. ఇందుకోసం చంద్రబాబు వాయిస్‌తో ఫేక్ ఆడియో క్లిప్ కూడా తయారు చేసి పంపించారు. నారా లోకేష్ పీఏ తమకు తెలుసంటూ అబద్ధాలు చెప్పారు. దీంతో పాపం ఆ మహిళ 12 లక్షల 30 వేలు సమర్పించుకుంది. అయితే ఆ తర్వాత మోసపోయిన విషయం తెలుసుకుని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. ఈ వివరాలను అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.

రోలుగుంట మండలానికి చెందిన ఓ మహిళ డీఎస్సీ పరీక్షకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలోనే బంధువుల ద్వారా ఓ వ్యక్తి ఆమెను సంప్రందించాడు. ముఖ్యమంత్రి పేషీలోని ఉన్నతాధికారులు తనకు పరిచయం ఉన్నారని, 15 లక్షలు ఇస్తే ఎస్జీటీ పోస్టు ఇప్పిస్తామని చెప్పాడు. నమ్మకం పెంచుకునేందుకు, ఆమెకు ఓ ఫేక్ ఆడియో క్లిప్ పంపించారు. యూట్యూబ్ వీడియోలు, ఇతర సోర్సుల నుంచి చంద్రబాబు మాట్లాడిన క్లిప్పులను సేకరించి, వాటిని ఎడిట్ చేసి, ఓ నకిలీ ఆడియో క్లిప్ తయారు చేశారు. ఓ ఉచిత సాఫ్ట్‌వేర్ సాయంతో ఆ వాయిస్ క్లిప్ తయారు చేసి ఆమెకు పంపించారు. అది విన్న తర్వాత ఆ మహిళకు నమ్మకం కలిగింది. దీంతో వివిధ బ్యాంక్ ఖాతాల నుంచి వారికి రూ. 10 లక్షలు పంపించారు. ::

అయితే వాళ్లు మళ్లీ రూ. 5 లక్షలు అడిగారు. ఆ మహిళకు మరింత నమ్మకం కలిగించేందుకు ఓ కాన్ఫరెన్స్ కాల్ కూడా ఏర్పాటు చేశారు. నారా లోకేష్ పీఏ భార్గవ్ చౌదరి అంటూ ఓ నకిలీ వ్యక్తిని పరిచయం చేసి.. ఆమెతో మాట్లాడించారు. దీంతో ఆ మహిళకు నమ్మకం కలిగి.. ఆ తర్వాత ఆమె మరో 2.30 లక్షలు పంపించారు. ఆ తర్వాత తాను మోసపోయిన సంగతి మహిళకు తెలిసింది. దీంతో రోలుగుంట పోలీసులను సంప్రదించారు. మహిళ ఫిర్యాదుతో దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపాం. ఇద్దరిని అరెస్ట్ చేశాం.

ప్రకాశం జిల్లా ముండలమూరుకు చెందిన శ్రీను, విజయవాడకు చెందిన సలీం అనే ఇద్దరిని అరెస్ట్ చేశాం. గతంలోనూ వీరు లైన్‌మెన్, ఎస్ఐ జాబులు ఇప్పిస్తామని మోసం చేసినట్లు గుర్తించాం. నిరుద్యోగ యువత ఇలాంటి నకిలీ వ్యక్తులను నమ్మి మోసపోవద్దు. ఉద్యోగాలు ఏవైనా ప్రతిభ, పరీక్షల ద్వారా ఉంటాయి కానీ డబ్బులతో కాదని గుర్తుపెట్టుకోవాలి. ఇలాంటి మోసాల గురించి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయండి :: అని ఎస్పీ సూచించారు.

## కాంగ్రెస్‌కు 'శశి' గండం? కమలం వైపు థరూర్ చూపు..


క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 23, కేరళ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి రచ్చకెక్కాయి. రాబోయే ఎన్నికల వ్యూహంపై చర్చించేందుకు హైకమాండ్ ఢిల్లీలో ఏర్పాటు చేసిన అత్యంత కీలకమైన సమావేశానికి ఆ పార్టీ సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ గైర్హాజరు కావడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. సొంత పార్టీ సమావేశాన్ని వదిలేసి, అదే సమయంలో తిరువనంతపురంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న అధికారిక కార్యక్రమానికి థరూర్ హాజరవ్వడం చర్చనీయాంశమైంది. ఈ పరిణామం ఆయన పార్టీ మారుతున్నారనే సంకేతాలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. గత కొంతకాలంగా కాంగ్రెస్ అగ్ర నాయకత్వానికి, థరూర్‌కు మధ్య దూరం పెరుగుతూ వస్తోందన్నది బహిరంగ రహస్యం. ముఖ్యంగా రాహుల్ గాంధీ తన ప్రసంగాల్లో కీలక నేతల పేర్లను ప్రస్తావిస్తూ థరూర్ పేరును ఉద్దేశపూర్వకంగా విస్మరించడం ఆయనను తీవ్ర అసంతృప్తికి గురిచేసినట్లు తెలుస్తోంది. పార్టీ కోసం ఎంతగానో శ్రమిస్తున్నా తగిన గుర్తింపు లభించడం లేదని థరూర్ వర్గీయులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే అధిష్టానం కూడా ఆయనను కీలక బాధ్యతల నుంచి దూరం పెడుతూ వస్తుండటం, ఆయన అసహనానికి ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు, శశి థరూర్ అప్పుడప్పుడు ప్రధాని మోదీ పరిపాలనా దక్షతను, విదేశాంగ విధానాలను ప్రశంసించడం కాంగ్రెస్ శ్రేణులకు మింగుడుపడటం లేదు. భావజాలపరంగా విభేదాలు ఉన్నప్పటికీ, అభివృద్ధి విషయంలో మోదీ అనుసరిస్తున్న తీరును థరూర్ సమర్థించడం వెనుక పెద్ద వ్యూహమే ఉందనే ప్రచారం జరుగుతోంది.



బిజెపి కూడా కేరళలో బలపడటానికి థరూర్ వంటి విద్యావంతుడు, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్న నేత కోసం ఎదురుచూస్తోంది. ఈ నేపథ్యంలోనే మోదీతో ఆయన భేటీ కావడం కేవలం యాదృచ్ఛికం కాదని, అది భవిష్యత్ రాజకీయ ప్రయాణానికి పునాది కావొచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను గమనిస్తుంటే శశి థరూర్ కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పి కమలం గూటికి చేరే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమికి అది కోలుకోలేని దెబ్బ అవుతుంది. థరూర్ వంటి చరిష్మా ఉన్న నాయకుడు బిజెపిలో చేరితే, ఆ రాష్ట్రంలో ఆ పార్టీకి కొత్త ఊపిరి పోసినట్లవుతుంది. కేరళ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేసే ఈ భారీ మార్పుపై మరికొద్ది రోజుల్లోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# మీరు వరి వేసుకుంటే.. మేం అపరాలు వేయాలా?.

## తెలంగాణ వాదనలపై ఏపీ తీవ్ర అభ్యంతరం



**మాకు కేటాయించిన 512 టీఎంసీల్లో మేం 130 టీఎంసీలు వాడుకుంటే చాలా..?**
**మిగతా 382 టీఎంసీలూ మీకిచ్చేయాలా?.. కృష్ణా జలాలపై తెలంగాణవన్నీ పిచ్చిలెక్కలు**
**పంటల మార్పిడి పాటించాలని మాకు సలహా ఇవ్వడమేంటి?.. పొరుగు రాష్ట్రం వాదనలో పసలేదు**
**ఏపీ తరఫు సీనియర్ న్యాయవాది జైదీప్ గుప్తా స్పష్టీకరణ**
**బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ విచారణ వచ్చే నెల 23, 24, 25కు వాయిదా**

క్రైం కౌంటర్ న్యూస్,అమరావతి, జనవరి 23: కృష్ణా జలాలపై తెలంగాణ చేస్తున్న వాదనల్లో హేతుబద్ధత లేదని ఆంధ్రప్రదేశ్ స్పష్టంచేసింది. కృష్ణా జలవివాదాల ట్రైబ్యునల్-1 తమకు కేటాయించిన నీటిని వాడుకోవడానికి వీల్లేదని, అందులో కొంతే వాడుకుని మిగతాది తెలంగాణకు ఇవ్వాలని అడగడమేంటని నిలదీసింది. ఆ రా(ష్ట్రానివన్నీ పిచ్చి లెక్కలేనని తెలిపింది. రెండు తెలుగు రా(ష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపకానికి సంబంధించి బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ ఎదుట మూడో రోజు శుక్రవారం ఏపీ తరఫు సీనియర్ న్యాయవాది జైదీప్ గుప్తా బలమైన వాదనలు వినిపించారు. 'కృష్ణా జలాల్లో మాకు కేటాయించిన 512 టీఎంసీల్లో పంటల కోసం 130 టీఎంసీలు వినియోగించుకుంటే సరిపోతుందని తెలంగాణ చెబుతున్న లెక్కలన్నీ ఊహాజనితమే. మిగిలిన 382 టీఎంసీలనూ తెలంగాణకే ఇచ్చేయాలని కోరడమేంటి' అని తీవ్ర అభ్యంతరం తెలియజేశారు.పోలవరం నుంచి గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు మళ్లిస్తున్నందున ఏపీకి కృష్ణా జలాలు అవసరమే లేదని ఆ రాష్ట్రం చేస్తున్న వాదన అశాక్ష్మయంగా ఉందన్నారు. కృష్ణా జలాలను వినియోగించుకుని అధిక నీటిని వినియోగించే వరిని తాము పండించుకుంటామని.. నీటిని పొదుపు చేస్తూ ఆంధ్రప్రదేశ్ అపరాలను పండించుకోవాలని తెలంగాణ వితండవాదం చేస్తోందని తెలిపారు. '75 శాతం నీటి లభ్యత ఆధారంగా ట్రైబ్యునల్-1 కృష్ణా డెల్టాకు 181.20 టీఎంసీలను కేటాయించింది. ఈ కేటాయింపుల్లో 4 టీఎంసీల నీటి ఆవిరి నష్టాలను కూడా పరిగణనలోకి తీసుకుంది. ట్రైబ్యునల్ ఒకసారి కృష్ణా డెల్టాకు నీటిని కేటాయించాక.. నదీ పరీవాహక ప్రాంతానికి అవతల (అవుట్‌సైడ్ బేసిన్) అంటూ వాదించడంలో అర్థమే లేదు' అని స్పష్టంచేశారు.మేం పొదుపుచేసి తెలంగాణకు ఇస్తున్నాం..

ట్రైబ్యునల్-1 కృష్ణా డెల్టాకు కేటాయించిన 181.20 టీఎంసీల్లో తమ అవసరాలను 152.20 టీఎంసీలకు తగ్గించుకుని సుమారు 29 టీఎంసీలను పొదుపు చేశామని.. అందులో 20 టీఎంసీలను తెలంగాణలోకి బీమా ఎత్తిపోతలకు ఇస్తున్నామని జైదీప్ గుప్తా బ్రిజేశ్ ట్రైబ్యునల్‌కు గుర్తుచేశారు. ఈ పరిస్థితుల్లో డెల్టా పరిధిలో ఏపీ మరింత పొదుపు పాటించాలంటూ తెలంగాణ చేస్తున్న వాదనల్లో పసలేదని స్పష్టంచేశారు. 'మేం రబీలో వరికి బదులుగా చిరుధాన్యాలు, అపరాలు పండించుకోవాలని తెలంగాణ సూచనలు చేయడంలో, ప్రస్తుతం 3.4 లక్షల ఎకరాల్లో పండిస్తున్న అపరాల పంటలను లెక్కల్లోకి తీసుకోవాలనడంలో హేతుబద్ధత లేదు. ఖరీఫ్‌లో వేసే వరి పంటకు 150 రోజులకు బదులుగా 122 రోజులకే దిగుబడి చేతికి వచ్చే వంగడాలను వేసుకోవాలని ఆ రాష్ట్రం సూచించడం సమంజసంగా లేదు. ట్రైబ్యునల్-1 ఆదేశాలను, కేటాయింపులను పూర్తిగా విస్మరిస్తోంది. మాకు ఐదు లక్షల ఎకరాల్లో గ్రీన్ మాన్యూర్ కోసం 9.48 టీఎంసీలు వినియోగించేందుకు ట్రైబ్యునల్ అవకాశం కల్పించింది. కృష్ణా డెల్టా పరిధిలోని సముద్ర తీర ప్రాంతంలో ఉప్పునీటి కారణంగా కృష్ణా జలాలను తాగునీటి కోసం సరఫరా చేయాలన్న సంగతిని తెలంగాణ ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తోంది. ప్రస్తుతం డెల్టాలో వేస్తున్న పంటల విధానాన్ని మేం కొనసాగించాల్సిందే. ట్రైబ్యునల్-1 కృష్ణా డెల్టా పరిధిలో రబీ కాలంలో 37,498 ఎకరాల్లో పంటలకు 5.82 టీఎంసీలు కావాలని నిర్ధారించింది. డెల్టా నేల స్వభావం అపరాలు వేసేందుకు సహకరించదు. ఇక్కడ వరి మాత్రమే పండుతుంది. పంటల విధానంలో మార్పులు తెస్తే మా వ్యవసాయానికి, రైతులకు తీవ్ర నష్టం కలుగుతుంది' అని చెప్పారు.పంటకాలాన్ని తగ్గించాలా?

ట్రైబ్యునల్-1 పంట కాలాన్ని 180 నుంచి 150 రోజులకు కుదించిందని.. దీనిని ఇంకా కుదించి 122 రోజులకే పరిమితం కావాలన్న తెలంగాణ వాదనలో హేతుబద్ధత ఏమాత్రమూ లేదని జైదీప్ గుప్తా అన్నారు. 'మా రాష్ట్రంలో పంటల సాగుకు సంబంధించి రైతులు వ్యవసాయ పంచాంగాన్ని అనుసరిస్తారు. ఈ పంచాంగంలో పంట దిగుబడి సమయం 140 నుంచి 155 రోజులు' అని వివరించారు. తెలంగాణ చెబుతున్నట్లుగా పంటల కోసం 130.19 టీఎంసీలు సరిపోతాయనడం కరెక్టు కాదన్నారు. రాజధాని అమరావతి నగరం అభివృద్ధి కారణంగా వ్యవసాయ విస్తీర్ణం తగ్గి 15.78 టీఎంసీల నీటి వినియోగం ఇప్పటికే తగ్గిందని.. దిగువన పులిచింతల ప్రాజెక్టు ద్వారా 41 టీఎంసీలనే వినియోగించుకుంటున్నామని.. అయినా ట్రైబ్యునల్-1 ఏపీకి కేటాయించిన నీటిని వాడుకోవద్దంటూ తెలంగాణ చేస్తున్న వాదనలను నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తున్నామని తెలిపారు. తదుపరి వాదనలను వచ్చే నెల 23, 24, 25 తేదీల్లో వింటామంటూ బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ విచారణను వాయిదా వేసింది.

# వీధి వ్యాపారులకు పీఎం మోదీ కానుక: స్వనిధి క్రెడిట్ కార్డుల ప్రారంభం



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 23, చిరు వ్యాపారుల ఆర్థిక స్వావలంబన కోసం కేంద్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. పీఎం స్వనిధి పథకంలో భాగంగా రూపొందించిన ప్రత్యేక ××'స్వనిధి క్రెడిట్ కార్డు'××లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు కేరళ వేదికగా అధికారికంగా ప్రారంభించారు. వీధి వ్యాపారులకు డిజిటల్ చెల్లింపుల సౌకర్యాన్ని కల్పించడంతో పాటు, వారి అత్యవసర ఆర్థిక అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఈ సరికొత్త కార్డును కేంద్రం అందుబాటులోకి తీసుకువచ్చింది.

ఈ క్రెడిట్ కార్డు కేవలం పీఎం స్వనిధి పథకం లబ్ధిదారులకు మాత్రమే పరిమితం చేయబడింది. ముఖ్యంగా పథకంలో భాగంగా రెండో విడత రుణం తీసుకుని, దానిని నిర్ణీత గడువులోగా విజయవంతంగా తిరిగి చెల్లించిన క్రమశిక్షణ కలిగిన వ్యాపారులకు మాత్రమే దీనిని మంజూరు చేస్తారు. వ్యాపారులు తమ దైనందిన లావాదేవీలను సులభతరం చేసుకోవడానికి మరియు బ్యాంకింగ్ వ్యవస్థతో మరింతగా మమేకం కావడానికి ఇది ఒక గొప్ప అవకాశంగా నిలుస్తుంది.

సాంకేతికంగా ఈ కార్డు యూపీఐ లింక్డ్ రూపే క్రెడిట్ కార్డుగా పనిచేస్తుంది. అంటే వ్యాపారులు తమ కార్డును నేరుగా ఫోన్ పే లేదా గూగుల్ పే వంటి యాప్‌లకు అనుసంధానించుకోవచ్చు. దీని గరిష్ట పరిమితిని రూ. 30,000గా నిర్ణయించగా, ఈ కార్డు ఐదేళ్ల కాలపరిమితితో అందుబాటులో ఉంటుంది. ఈ పరిమితి ద్వారా చిన్న వ్యాపారులు సరుకులు కొనుగోలు చేయడానికి లేదా ఇతర వ్యాపార ఖర్చులకు తక్షణ నగదును వాడుకునే వెసులుబాటు కలుగుతుంది. అర్హులైన వీధి వ్యాపారులు ఈ కార్డును పొందడానికి పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదు. గతంలో పీఎం స్వనిధి కింద తమకు ఏ బ్యాంకు ద్వారా అయితే రుణం మంజూరైందో, అదే బ్యాంకు శాఖను సంప్రదించి ఈ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలి. బ్యాంకులు లబ్ధిదారుల క్రెడిట్ హిస్టరీని పరిశీలించిన అనంతరం ఈ స్మార్ట్ కార్డును జారీ చేస్తాయి. డిజిటల్ ఇండియా దిశగా వీధి వ్యాపారులను ప్రోత్సహించడంలో ఈ నిర్ణయం మైలురాయిగా మారుతుందని నిపుణులు భావిస్తున్నారు.

# ఈడీకీ లైన్ క్లియర్,,,,ఐ-ప్యాక్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ



క్రైం కౌంటర్ న్యూస్, ఐ-ప్యాక్ అసోసియేట్ జితేంద్ర మెహతా మొబైల్ ఫోన్‌లో డేటాను పరిశీలనకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఙుణ)కి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. జనవరి 8న దేశవ్యాప్తంగా ×ుూజ ఆఫీసులో సోదాలు జరిగినప్పుడు.. ఢిల్లీలోని కార్యాలయం ఈ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈడీ ప్రధాన కార్యాలయంలో విచారణకు రావాలంటూ శుక్రవారం మెహతాకు సమన్లు జారీచేశారు. మెహతా తరఫున సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సీనియర్ న్యాయవాది సీ ఏ సుందరం.. ఆయన గోప్యతకు భంగం కలుగుతుందని, ఫోన్‌లో డేటాను పరిశీలించకుండా ఈడీ నిలువరించాలని కోరారు. దీనిపై సుప్రీంకోర్టు ధర్మాసనం 'మీరెందుకు అంత భయపడుతున్నారు?' అని ప్రశ్నించింది.

ఈ కేసులో, సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని తన క్లయింట్ ప్రాథమిక హక్కులను కాపాడాలని సుందరం అభ్యర్థించారు. 'ఒక అమాయక పౌరుడిని ఎలా కాపాడాలో మాకు తెలుసు' అని ధర్మాసనం బదులిచ్చింది. దీంతో, కోర్టు ఆయన దోషిగా భావిస్తోందని సుందరం వ్యాఖ్యానించారు. ఐ-ప్యాక్ ఢిల్లీ ఆఫీసులో డిజిటల్ పరికరాలను ఈడీ స్వాధీనం చేసుకున్నప్పటికీ, కోల్‌కతాలో మాత్రం సాధ్యం కాలేదు. పశ్చిమ బెంగాల్ పోలీసులు, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సోదాలను అడ్డుకుని, .కోల్‌కతాలో ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్న పత్రాలు, డిజిటల్ పరికరాలను తమవెంట తీసుకెళ్లారు.

మనీలాండరింగ్ కేసుల్లో నిందితుల ఫోన్లు, డిజిటల్ పరికరాలను పరిశీలించకుండా ఈడీపై విధించిన ఆంక్షలకు సంబంధించిన అన్ని కేసులను సుప్రీంకోర్టు ధర్మాసనం ఒకేసారి స్వీకరించి, మంగళవారం విచారణ జరపనుంది. లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్ ఫ్యూచర్ గేమింగ్, న్యూస్‌క్లిక్, ఫౌండేషన్ ఫర్ మీడియా ప్రొఫెషనల్స్, అమెజాన్ సెల్లర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, తమిళనాడు ప్రభుత్వానికి సంబంధించిన కేసుల్లో కూడా డిజిటల్ డేటాను ఈడీ యాక్సెస్ చేయకుండా సుప్రీంకోర్టు ఆంక్షలు విధించినట్టు సమాచారం.

ఈ కేసుల్లో ప్రస్తుత చట్టాలు సరిపోవని, వ్యక్తిగత పరికరాలను యాక్సెస్ చేయడం ఆర్టికల్ 21 కింద గోప్యతా హక్కుకు, ఆర్టికల్ 20(3) కింద స్వీయ-నేరారోపణకు వ్యతిరేకంగా ఉందని వాదించారు. ఈడీ విచారణ ఎదుర్కొంటున్న నిందితులు.. దర్యాప్తు సంస్థలు డిజిటల్ పరికరాలు తనిఖీలు, స్వాధీనం విషయంలో మార్గదర్శకాలను రూపొందించాలని సుప్రీంకోర్టును కోరారు. ఎందుకంటే.. వాటిల్లో వ్యక్తిగత డేటా కూడా ఉంటుంది. నవంబర్ 2023లో మార్గదర్శకాలను రూపొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇందుకు సమయం కోరిన కేంద్రం.. తర్వాత మార్గదర్శకాలను రూపొందించడానికి డైరెక్టర్ ×4జ నేతృత్వంలో ఒక ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది. అప్పటి వరకు జదీ× మాన్యువల్‌ను అన్ని కేంద్ర ఏజెన్సీలు అనుసరించవచ్చని ప్రభుత్వం తెలిపింది.

# ఫీడర్ కాలువ పనులను పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల, పక్కన ఎమ్మెల్యే కందుల, ఎరిక్షన్‌బాబు

**వెలిగొండను జాతికి అంకితం ఇవ్వడంపై మంత్రి నిమ్మల**
**వైసీపీ నాయకులు ఆపార్టీ అధినేత తప్పు చేశారని ఒప్పుకున్నట్లే!**
**ఆయన్ను ధిక్కరించినట్లేనని వ్యాఖ్య**



క్రైం కౌంటర్ న్యూస్,మార్కాపురం, జనవరి 23 : 'వెలిగొండను పూర్తి చేయాలనే మాట మీరు మాట్లాడుతున్నప్పుడు మీ నాయకుడు జగన్ తప్పు చేసినట్లు ఒప్పుకున్నట్లే! ఎందుకంటే ఆయన ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ప్రాజెక్టును పూర్తి చేశానని, జాతికి అంకితం చేశానని చెప్పారు. ఇప్పుడు మీరు పూర్తి కాలేదని అనడం ఆయన్ను ధిక్కరించినట్టే కదా!' అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వైసీపీ నాయకులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆయన వారికి కొన్ని ప్రశ్నలు సంధించారు. శుక్రవారం మంత్రి వెలిగొండ ప్రాజెక్టును సందర్శించారు. పనుల పురోగతిపై సమీక్షించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. పూర్తి చేయని ప్రాజెక్టును జాతికి అంకితం అంటూ జగన్ ఈ ప్రాంత ప్రజలను దగా చేసిన ఆ రోజు చీకటిరోజుగా ఆయన అభివర్ణించారు. జగన్ రైతులను కూడా దగ్గరకు రాకుండా బంధించి తన పేరుతో శిలాఫలకం వేసుకుని ఆనందం పొందాడన్నారు. ఉమ్మడి జిల్లా వైసీపీ నేతలు వెలిగొండపై మాట్లాడటం సరికాదన్నారు. ప్రాజెక్టు విషయమై దమ్ముంటే మీ నాయకుడు జగన్‌ను నిలదీసి అడగాలని హితవు పలికారు. ప్రాజెక్టు జాతికి అంకితం పేరుతో ప్రజలను మోసం చేసిన జగన్‌ను వదిలేసి ప్రజా ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత వైసీపీ నాయకులకు లేదని మంత్రి అన్నారు.

వారు ఐదేళ్లలో చేసిన పనులను 50 రోజుల్లో చేశాం

వెలిగొండ టన్నెల్-2లో ఐదేళ్ల వైసీపీ పాలనలో 745 మీటర్ల బెంచింగ్, 705 మీటర్ల లైనింగ్ పనులు మాత్రమే చేసిందని మంత్రి నిమ్మల చెప్పారు. ప్రజా ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన ఈ 18 నెలల్లోనే 6,579 మీటర్లు బెంచింగ్, 3,644 మీటర్లు లైనింగ్ పనులు పూర్తి చేశామని చెప్పారు. డిసెంబరులో 504 మీటర్లు, జనవరిలో 312 మీటర్లు లైనింగ్ చొప్పున ఐదేళ్లలో వాళ్లు చేసిన పనిని మేము కేవలం 50 రోజుల్లో చేశామని వెల్లడించారు. ఇదీ ప్రజల పట్ల మా ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి అని స్పష్టం చేశారు. మీకు, మా పనితీరుకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్న విషయం ప్రజలు తెలుసుకుంటున్నారన్నారు. టీబీఎం మిషన్ సమస్యపై మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే దానిని టన్నెల్ నుంచి తొలగిస్తామన్నారు. 10 క్యూసెక్కుల నీరు రాగానే తెగిపోయిన ఫీడర్ కాలువకు ఇప్పుడు మేము శంకుస్థాపన చేసి పనులు చేపడుతున్నామని, అయితే వైసీపీ ప్రభుత్వంలోనే వెలిగొండ పూర్తయిందని జాతికి అంకితం చేయడం విడ్డూరమన్నారు. కట్ట నిలవదని అప్పట్లో నిపుణుల కమిటీ చెప్పినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్య వైఖరి చూపిందని ధ్వజమెత్తారు. ప్రజా ప్రభుత్వంలో రూ.456 కోట్లతో ఫీడర్ కాలువ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు.వారంలో సీఎం చంద్రబాబు రాక మరో వారం రోజుల్లో సీఎం చంద్రబాబునాయుడు స్వయంగా ప్రాజెక్టు పనులను పరిశీలించి సమీక్ష నిర్వహిస్తారని మంత్రి నిమ్మల చెప్పారు. నిర్వాసితులకు చెల్లించాల్సిన నిధుల కోసం కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఇటీవల రూ.80 కోట్లు మంజూరు చేశామన్నారు. మిగిలిన పనులు పూర్తి చేసి, నిర్వాసితులకు పరిహారం చెల్లించిన తర్వాతనే ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. సమావేశంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, టీడీపీ వై.పాలెం ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, ప్రకాశం, మార్కాపురం జాయింట్ కలెక్టర్లు గోపాలకృష్ణ, శ్రీనివాసులు, ఆర్డీవో శివరామిరెడ్డి, ప్రాజెక్ట్ ఎస్ఈ అబూతలీం పాల్గొన్నారు. ఫీడర్ కెనాల్ ఆధునికీకరణ పనుల పరిశీలన నేపథ్యంలో శుక్రవారం మంత్రి నిమ్మల, ఎమ్మెల్యే కందుల, టీడీపీ వైపాలెం ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు మోటారు సైకిళ్లపై రైడ్ చేస్తూ అందరినీ ఉత్సాహ పరిచారు.

# సినిమా




## ఈ అమ్మాయిని సినిమా నుంచి తీసేయండి.

ఒకానొక సమయంలో తన అందంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది ముద్దుగుమ్మ లయ. స్వయంవరం సినిమాతో హీరోయిన్ గా పరిచయమైన లయ ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను అలరించింది. చాలామంది హీరోయిన్లు గ్లామరస్ రోల్స్ తో మెప్పిస్తే ఈ అందాల తార మాత్రం హోమ్లీ హీరోయిన్ గా పేరు తెచ్చుకుంది. మొదటి సినిమాతోనే అందం, అభినయంతో తెలుగు వారికి చేరువైంది. ఆ తర్వాత మా బాలాజీ, మనోహరం, మనసున్న మారాజు, కోదండ రాముడు, దేవుళ్లు, రామా చిలుకమ్మ, హనుమాన్ జంక్షన్, ప్రేమించు, శివరామరాజు, నీ ప్రేమకై, మిస్సమ్మ, స్వరాభిషేకం, అదిరిందయ్యా చంద్రం తదితర హిట్ సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. ఆతర్వాత సినిమాలకు దూరం అయిన ఈ ముద్దుగుమ్మ ఇటీవలే సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టి సినిమాలు చేస్తున్నారు లయ.తాజాగా ఓ ఇంటర్వ్యూ లో లయ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. లయ మాట్లాడుతూ.. రాఘవేంద్రరావు నిర్వహించిన జెమినీ టీవీ స్టార్ 2000 కంటెస్ట్ ద్వారా తాను ఇండస్ట్రీలోకి వచ్చానని తెలిపారు. ఆ పోటీలో శివాజీ కూడా పాల్గొన్నారని, అప్పటి నుంచే తమకు పరిచయం ఉందని పేర్కొన్నారు. శివాజీతో కలిసి మిస్సమ్మ, అదిరిందయ్యా చంద్రం. టాటా బిర్లా మధ్యలో లైలా వంటి అనేక చిత్రాలలో నటించి, ప్రేక్షకుల మన్ననలు పొందామని, తాము భార్యాభర్తల పాత్రలకు బాగా సెట్ అయ్యామని చెప్పారు లయ. శివాజీతో పనిచేయడం చాలా సులువుగా ఉండేదని, ఆయన తన నటనకు స్వేచ్ఛ ఇచ్చేవారని లయ గుర్తుచేసుకున్నారు.

అలాగే నందమూరి బాలకృష్ణతో విజయేంద్ర వర్మ చిత్రంలో పనిచేసిన అనుభవాలను ఆమె పంచుకున్నారు. ఆమె మాట్లాడుతూ.. బాలకృష్ణను బయట చూసినప్పుడు లేదా ఆయన గురించి విన్నప్పుడు చాలా కోపంగా ఉంటారని, జాగ్రత్తగా మాట్లాడాలని ఒక అభిప్రాయం ఉండేదని లయ అన్నారు. కానీ బాలకృష్ణ చాలా ఆప్యాయంగా, చిన్నపిల్లల మనస్తత్వంతో, అత్యంత డౌన్-టు-ఎర్త్ వ్యక్తిగా ఉంటారని లయ పేర్కొన్నారు. విజయేంద్ర వర్మ సినిమా పాట చిత్రీకరణ సమయంలో జరిగిన ఒక సంఘటనను లయ గుర్తుచేసుకున్నారు. డాన్స్ స్టెప్స్ ప్రాక్టీస్ చేస్తుండగా, ఆమె పొరపాటున బాలకృష్ణ కాలు తొక్కినప్పుడు, ఆయననా కాలు తక్కుతావా.? ప్యాకప్.. ఈ అమ్మాయిని తీసేయండి అని సీరియస్ అయ్యారు. దాంతో నాకు ఏడుపొచ్చేసింది.. అక్కడి నుంచి వెళ్ళిపోయా.. దాంతో బాలకృష్ణగారు అయ్యో ఆ అమ్మాయి ఏడ్చేస్తుంది.. వెళ్లి ఆమెను ఆపేయండి.. నేనేదో సరదాగా అన్నాను నిజమనుకున్నావా.? ఇలాంటివి నేను బోలేడంటాను అని నవ్వేశారు. ఇలాంటి ప్రాక్టికల్ జోక్స్?తో బాలకృష్ణ తోటి నటులను సులువుగా మార్చేస్తారని ఆమె అన్నారు. డాన్స్ సన్నివేశాల్లో కూడా తనను చాలా ప్రోత్సహించేవారని, "నువ్వు నాకంటే బాగా చేస్తున్నావు" అని సరదాగా అనేవారని లయ గుర్తుచేసుకున్నారు. ఆఫ్-స్క్రీన్?లో బాలకృష్ణ చాలా జోవియల్?గా ఉంటారని లయ చెప్పారు. ఆయన పక్కన కూర్చుని మాట్లాడితే, ఎన్టీఆర్ గారిని చూసినట్లే అనిపిస్తుందని తెలిపారు.





## ఆరెంజ్ పండ్లు వీరికి విషంతో సమానం.

చలికాలం వచ్చిందంటే చాలు మార్కెట్లో నారింజ పండ్లు సందడి చేస్తాయి. విటమిన్-సి పుష్కలంగా ఉండే ఈ పండ్లు రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. అయితే, అందరికీ నారింజ ఆరోగ్యాన్ని ఇస్తుందనుకుంటే పొరపాటే. కొన్ని రకాల అనారోగ్య సమస్యలు ఉన్నవారు నారింజ తింటే మేలు కంటే కీడే ఎక్కువ జరుగుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అసలు నారింజ పండ్లను ఎవరెవరు నివారించాలి? ఎందుకు? అనేది తెలుసుకుందాం..

కిడ్నీ సమస్యలు ఉన్నవారు

నారింజలో పొటాషియం చాలా ఎక్కువగా ఉంటుంది. సాధారణ వ్యక్తులకు ఇది మేలు చేసినా, కిడ్నీ వ్యాధులతో బాధపడేవారికి ఇది ప్రమాదకరం. కిడ్నీలు బలహీనంగా ఉన్నప్పుడు రక్తం నుండి అదనపు పొటాషియంను బయటకు పంపలేవు. దీనివల్ల రక్తంలో పొటాషియం పెరిగి హైపర్?కలేమియా అనే పరిస్థితి ఏర్పడుతుంది. ఇది గుండె లయ తప్పడానికి, కండరాల బలహీనతకు దారితీస్తుంది.

యాసిడ్ రిఫ్లక్స్ లేదా బాధితులు

నారింజలో సిట్రిక్ యాసిడ్ అధికంగా ఉంటుంది. గ్యాస్ట్రోఎసోఫాగియల్ రిఫ్లక్స్ లేదా తీవ్రమైన అసిడిటీ ఉన్నవారు వీటిని తింటే కడుపులో ఆమ్ల స్థాయిలు పెరిగి గుండెల్లో మంట, ఛాతీలో అసౌకర్యం కలుగుతాయి. ముఖ్యంగా భోజనం తర్వాత నారింజ తింటే ఈ సమస్యలు మరింత తీవ్రమవుతాయి.

గుండెల్లో మంట


తరచుగా గుండెల్లో మంటతో బాధపడేవారు నారింజకు దూరంగా ఉండటం మంచిది. ఇది అన్నవాహిక కండరాలను సడలించి, కడుపులోని ఆమ్లం వెనక్కి ప్రవహించేలా చేస్తుంది. దీనివల్ల అసౌకర్యం పెరుగుతుంది.

మలబద్ధకం ఉన్నవారు

నారింజలో ఫైబర్ ఉన్న మాట నిజమే అయినా తగినంత నీరు తాగకుండా వీటిని ఎక్కువగా తింటే మలబద్ధకం తగ్గే బదులు పెరుగుతుంది. శరీరంలో తగినంత తేమ లేకపోతే ఫైబర్ వల్ల మలం గట్టిపడి విసర్జన కష్టమవుతుంది.

సిట్రస్ అలెర్జీ ఉన్నవారు

కొంతమందికి నారింజలోని వంటి ప్రోటీన్ల వల్ల అలెర్జీ కలుగుతుంది. దీనివల్ల నోటి చుట్టూ దురద, దద్దుర్లు, వాపు లేదా గొంతులో అసౌకర్యం రావచ్చు. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.



## ఆహారం తిన్న తర్వాత షుగర్ పెరిగిపోతుందా?

ఇటీవల కాలంలో డయాబెటిస్ (మధుమేహం) బారిన పడుతున్నవారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారణంగా చాలా మంది ఈ వ్యాధి బారినపడుతున్నారు. దీంతో వైద్యులు సూచించిన మందులు, డైట్ ఫాలో అవుతుంటారు. అయితే, కొందరికి ఏదైనా ఆహారం తిన్న వెంటనే షుగర్ పెరిగిపోతూ ఉంటుంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఇప్పుడు ఓ చౌకైన పూర్వకాలం నాటి చిట్కాను తెలుసుకుందాం. సాధారణంగా ఉపయోగించే బాదం రెసిన్ శరీర వేడిని తగ్గించడంలో సహాయపడటంతోపాటు డయాబెటిస్?ను నియంత్రిస్తుంది. సరైన రీతిలో ఈ పదార్థాన్ని తీసుకుంటే ఇన్సులిన్ పనితీరును నియంత్రిస్తుందని పోషకాహార నిపుణులు కూడా చెబుతున్నారు.ఎలా తినాలి?

ప్రతి రాత్రి పడుకునే ముందు ఒకటి లేదా రెండు చిన్న బాదం రెసిన్ ముక్కల(బాదం పేస్ట్/గుజ్జు)ను ఒక గ్లాసు నీటిలో నానబెట్టాలి. ఉదయం లేచినప్పుడు బాగా తడిసిపోయి.. గిన్నె జెల్ లాగా నిండుగా ఉంటుంది. ఆ జెల్?ను ఒక చెంచా తీసుకుని ఒక గ్లాసు నీటిలో కలిపి ఖాళీ కడుపుతో త్రాగండి.

మరిన్ని ప్రయోజనాలు.. బాదం రెసిన్ (బాదం పిసిన్ లేదా ఆల్మండ్ గమ్) అనేది బాదం చెట్టు బెరడు నుంచి లభించే సహజ జిగురు. దీనిని నానబెట్టి తింటే శరీరాన్ని చల్లబరుస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, ఎముకలను బలపరుస్తుంది, శక్తినిస్తుంది.అలాగే, మధ్యాహ్నం, రాత్రి భోజనం ముందు 30 నిమిషాలకి ఇదే విధంగా తాగితే మంచి ఫలితం వస్తుంది. ఇది ఆహారంలోని చక్కెర రక్తంలోకి చేరే వేగాన్ని తగ్గిస్తుంది. కేవలం ఇది తీసుకోవడం మాత్రమే సరిపోదు. మన జీవనశైలిలో కూడా చిన్న మార్పులు చేయాలి. మనలో చాలా మంది భోజనం చేసిన వెంటనే సోఫా/కుర్చీలో కూర్చుంటారు. ఇది పెద్ద తప్పు.

ప్రతి భోజనం తర్వాత కనీసం 10 నిమిషాలు నడవాలి. భోజనం తర్వాత నడిస్తే రక్తంలో చక్కెర పెరుగుదలను 30% వరకు తగ్గించవచ్చు.

ఒత్తిడి (ౕతీవంం) ని తగ్గించాలి

ఎన్ని మందులు తీసుకున్నా కూడా మనస్సు ప్రశాంతంగా లేకపోతే శరీరం కార్టిసాల్ విడుదల చేస్తుంది. దాని వల్ల రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. ఉదయం లేదా రాత్రి ప్రాణాయామం / యోగా చేయడం చాలా అవసరం. ఇది మనస్సు ప్రశాంతంగా చేస్తుంది, మంచి నిద్ర కూడా ఇస్తుంది.

బాదం రెసిన్, నడక, యోగా వంటి సహజ మార్గాలను మన దైనందిన జీవితంలో భాగం చేసుకుంటే.. డయాబెటిస్ గురించి ఎక్కువగా భయపడాల్సిన అవసరం లేదు. ముందుగా వైద్యులు సూచించిన మందులు తీసుకుంటూనే.. ఈ సహజ పద్ధతులు మీ ఆరోగ్యానికి అదనపు బలం ఇవ్వడంలో సహాయపడతాయి.

## ఇషాన్ కిషన్, సూర్య ఊచకోత..

రాయ్?పూర్?లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ స్టేడియం ఒక అద్భుతమైన ఛేజింగ్?కు వేదికైంది. 209 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్?కు ఆరంభంలోనే భారీ షాక్?లు తగిలాయి. కేవలం 7 బంతుల వ్యవధిలోనే ఓపెనర్లు అభిషేక్ శర్మ (0), సంజూ శామ్సన్ (6) పెవిలియన్ చేరారు. భారత్ 6 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో ఉన్న సమయంలో ఇషాన్ కిషన్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఇన్నింగ్స్?ను భుజాలకు ఎత్తుకున్నారు. వీరిద్దరూ కివీస్ బౌలర్లను ఉతికేస్తూ కేవలం 8 ఓవర్లలోనే స్కోరును 100 దాటించారు.ముఖ్యంగా ఇషాన్ కిషన్ విధ్వంసం మామూలుగా లేదు. కేవలం 32 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సర్లతో 76 పరుగులు చేసి భారత్ గెలుపును ఖాయం చేశాడు. మరోవైపు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన ఫామ్?ను చాటుకుంటూ కేవలం 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఒక ఏడాది తర్వాత సూర్య తన ట్రేడ్ మార్క్ ఇన్నింగ్స్?తో 360 డిగ్రీల షాట్లతో రాయ్?పూర్ ఫ్యాన్స్?ను అలరించాడు. సూర్య 37 బంతుల్లో 82 పరుగులు (నాటౌట్) చేసి ఆఖరి వరకు నిలబడి మ్యాచ్?ను ముగించాడు. అతనికి తోడుగా శివమ్ దూబే (36 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో భారత్ కేవలం 15.2 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి 209 పరుగులు చేసింది. అంటే మరో 28 బంతులు మిగిలి ఉండగానే భారత్ విజయం సాధించడం విశేషం.

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసింది. కివీస్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ 27 బంతుల్లో 47 పరుగులు చేసి టాప్ స్కోరర్?గా నిలవగా, రచిన్ రవీంద్ర (44) కూడా రాణించాడు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు తీసి కివీస్?ను కొంతవరకు కట్టడి చేయగలిగాడు. అయినప్పటికీ, కివీస్ భారీ స్కోరు సాధించినా.. అది భారత బ్యాటర్ల ధాటి ముందు ఏమాత్రం సరిపోలేదు.ఈ విజయంతో భారత్ 5 మ్యాచ్?ల సిరీస్?లో 2-0 ఆధిక్యాన్ని సంపాదించింది. రాయ్?పూర్?లో టీమిండియా ఆడుతున్న 100వ హోమ్ టీ20 మ్యాచ్?లో ఇంతటి అద్భుత విజయం సాధించడం అభిమానులకు మర్చిపోలేని తీపి జ్ఞాపకం. ముఖ్యంగా ఒత్తిడిలో ఇషాన్ కిషన్, సూర్య ఆడిన తీరు వరల్డ్ కప్ 2026 ముందు టీమిండియాకు కొండంత బలాన్ని చేకూర్చింది. ఇక మూడో టీ20లో గెలిస్తే సిరీస్ భారత్ సొంతమవుతుంది.




## 60 వేల మంది అభిమానుల మధ్య రెండో పోరు.

భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న టీ20 సిరీస్ ఇప్పుడు రసవత్తర దశకు చేరుకుంది. నాగ్?పూర్?లో జరిగిన తొలి సమరంలో ఘనవిజయం సాధించిన టీమిండియా, నేడు (శుక్రవారం, జనవరి 23) రాయ్?పూర్ వేదికగా జరగనున్న రెండో టీ20లో కివీస్?తో తలపడనుంది. ఈ మ్యాచ్?లో గెలిచి సిరీస్?ను కైవసం చేసుకోవాలని సూర్యకుమార్ యాదవ్ సేన ఉవ్విళ్లూరుతుంటే, ఎలాగైనా గెలిచి సిరీస్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలని పర్యాటక జట్టు భావిస్తోంది. రాయ్?పూర్?లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియం ఈ హై వోల్టేజ్ మ్యాచ్?కు ఆతిథ్యం ఇస్తోంది. తొలి టీ20లో 48 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన భారత్.. ఫుల్ జోష్?లో ఉంది. ముఖ్యంగా టాప్ ఆర్డర్ బ్యాటర్లు అభిషేక్ శర్మ, సంజూ శామ్సన్ ఫామ్?లో ఉండటం జట్టుకు పెద్ద బలం. నాగ్?పూర్?లో టీమిండియా ఏకంగా 238 పరుగుల రికార్డు స్కోరును నమోదు చేసింది. బౌలింగ్?లోనూ వరుణ్ చక్రవర్తి, అర్ష్?దీప్ సింగ్ రాణిస్తున్నారు. అయితే గత మ్యాచ్?లో జరిగిన ఫీల్డింగ్ తప్పిదాలను సరిదిద్దుకోవాలని మేనేజ్?మెంట్ భావిస్తోంది. నేటి మ్యాచ్?లో గెలిస్తే సిరీసులో భారత్ పై చేయి సాధిస్తుంది. కాబట్టి ఏమాత్రం అలసత్వం ప్రదర్శించకూడదని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన జట్టును హెచ్చరించాడు.

రాయ్?పూర్ స్టేడియం గురించి చెప్పాలంటే.. ఇది దాదాపు 60,000 మంది ప్రేక్షకులతో నిండిపోనుంది. ఛత్తీస్?గఢ్ ఫ్యాన్స్ టీమిండియా యాక్షన్?ను చూడటానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక్కడ గతంలో జరిగిన రికార్డులను పరిశీలిస్తే, 2025 డిసెంబర్?లో జరిగిన వన్డేలో ఏకంగా 350 పైగా పరుగులు నమోదయ్యాయి. కానీ, ఆ లక్ష్యాన్ని ప్రత్యర్థి జట్టు ఛేజ్ చేసింది. అంటే ఇక్కడ పిచ్ బ్యాటింగ్?కు అనుకూలిస్తుందని, ఛేజింగ్ చేయడం సులభమని స్పష్టమవుతోంది. టాస్ గెలిచిన జట్టు ముందుగా బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఎక్కువగా ఉంది. రాత్రి వేళ మంచు కురిసే (ణవష) అవకాశం ఉండటం వల్ల సెకండ్ ఇన్నింగ్స్?లో బౌలింగ్ చేయడం కష్టతరంగా మారుతుంది.న్యూజిలాండ్ జట్టు విషయానికి వస్తే.. వారు తక్కువ అంచనా వేయలేం. గ్లెన్ ఫిలిప్స్, మార్క్ చాప్?మ్యాన్ వంటి ఆటగాళ్లు ఒంటి చేత్తో మ్యాచ్?ను మలుపు తిప్పగలరు. కివీస్ బౌలింగ్?లో మిచెల్ సాంట్నర్ కెప్టెన్సీలో ఈసారి మరిన్ని వ్యూహాలతో బరిలోకి దిగనున్నారు. గత మ్యాచ్?లో మిస్సైన కైల్ జేమీసన్ లేదా ఇష్ సోధి లాంటి వారు ఈ పిచ్?పై కీలకం కావచ్చు. మరోవైపు టీమ్ ఇండియాలో కుల్దీప్ యాదవ్ లేదా అక్షర్ పటేల్?లలో ఎవరిని ఎంచుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. రాయ్?పూర్ పిచ్ స్పిన్నర్లకు కూడా కొంత సహకరించే అవకాశం ఉంది.

మొత్తానికి ప్రెడిక్షన్ మీటర్ ప్రకారం.. భారత్ గెలిచే అవకాశాలు 75 శాతం ఉండగా, న్యూజిలాండ్?కు 25 శాతం ఛాన్స్ ఉంది. అయితే క్రికెట్?లో ఏ క్షణంలోనైనా ఫలితం మారవచ్చు. కివీస్ జట్టు గనుక పవర్ ప్లేలో వికెట్లు తీయగలిగితే భారత్?కు ఇబ్బందులు తప్పవు. ఈ మ్యాచ్?లో సూర్యకుమార్ యాదవ్ బ్యాట్ నుంచి మరో మెరుపు ఇన్నింగ్స్ వస్తుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. టీమిండియా తుది జట్టు (అంచనా): అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, రింకూ సింగ్, అక్షర్ పటేల్/కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్?దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H No: 21-119, West Ibrahimpatnam, Krishna, Andhra Pradesh - 521456. . Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2844. Ph:9849707349 email:kvp6858@gmail.com